ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి కరీంనగర్ జిల్లా
బుధవారం, 06 మే 2026 పేజీలు 10:

## అస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు

**కరీంనగర్ బ్యూరో, విజన్ఆంధ్ర**



అస్తమాను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురికావద్దని మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి అన్నారు. వరల్డ్ అస్తమా డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ... దగ్గు, ఆయాసం, అలర్జీ మాత్రమే ఆస్తమా లక్షణాలన్నారు. అస్తమా అంటువ్యాధి కాదని, దుమ్ము, చల్లగాలి ద్వారా మాత్రమే ఊపిరితిత్తులు రియాక్షన్ అవుతాయని వెల్లడించారు.వ్యాక్సినేషన్తో ఆస్తమాను పూర్తిగా దూరం చేయవచ్చని అన్నారు. అస్తమా దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమస్య వచ్చాక ఇబ్బంది పడేకంటే రాకుండా కాపాడుకోవడం ఉత్తమమని వెల్లడించారు. మెడికవర్ సెంటర్హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్రెడ్డి, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.




### హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఐక్యతతో

## ముందుకు కొనసాగాలి

**- బూరుగుపల్లి హిందూ సమ్మేళనంలో సురేష్ ఆత్మ రామ్ గురూజీ**



**కరీంనగర్ బ్యూరో, విజన్ఆంధ్ర**

హిందుత్వం మానవాళిహితమని, ధర్మ రక్షణకు సైనికులై కదలాలని , సంస్కృతి సాంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవడానికి హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలని ఆధ్యాత్మిక గురువు సురేష్ ఆత్మరామ్ గురూజీ పిలుపునిచ్చారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో జరిగిన హిందూ సమ్మేళనంలో గురూజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. హిందువు మతతత్వవాది కాదని స్పష్టం చేశారు. మతం వేరు, ధర్మం వేరని, హిందూ ధర్మాన్ని, సంస్కృతిని గ్రహించి ఆచరించాలన్నారు. కుటుంబం నుండి పరివర్తన కోసం మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతం చేయాలని, హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ జిల్లా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్.ఎస్.ఎస్ స్థాపన జరిగిందని తెలిపారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్ఎ స్ఎస్ అని, దేశభక్తులను తయారుచేయటమే సంఘ లక్ష్మన్నారు. పంచ్ పరివర్తన సూత్రం ద్వారా కుటుంబాలలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ విలువలు సామాజిక సమరసత, స్వదేశీ భావన, పర్యావరణ పరిరక్షణ, పౌర భాధ్యత పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా వక్త గుత్తుకొండ రామాదేవి మాట్లాడుతూ మహిళలు సంస్కృతి సంప్రదాయం కాపాడాలని కుటుంబ విలువలను గౌరవించాలన్నారు. బాలబాలికలను దేశభక్తి భావాన్ని పెంపోదించాలన్నారు. అనంతరం పూజారులచే నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు వివిధ గ్రామాలకు నుండి వచ్చిన హిందూ భాందవులు కోలాటాలతో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహా గుత్తికొండ రాజశేఖర్ జీ, రామడుగు ఖండ కార్యవహా డబుల్ కార్ ప్రవీణ్, లింగాచారి, సమితి కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచ్లు కళ్యాణ్ దూలం కల్యాణ్, గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర
ESTD : 1999
తెలుగు దినపత్రిక
బుధవారం, 06.05. 2026

# రూ.కోటితో 17 ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు








**-నాల్కో సహకారంతో జిమ్ లను ఏర్పాటు చేసిన మలయప్ప ఫౌండేషన్**
**-దుర్శేడు, కిసాన్ నగర్ లో ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**
**-జాతీయ ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం**

కొత్తపల్లి మే 05, విజన్ ఆంధ్ర :

ప్రధానమంత్రి నరేంద్రమోదీ "ఫిట్ ఇండియా" నినాదాన్ని పురస్కరించుకుని కరీంనగర్ ప్రజలకు ఓపెన్ జిమ్ లు అందుబాటులోకి వచ్చాయి. దాదాపు కోటి రూపాయల వ్యయంతో 17 డివిజన్లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటవుతున్నాయి. నాల్కో సంస్థ అందిస్తున్న సీఎస్సార్ నిధుల సహకారంతో మలయప్ప ఫౌండేషన్ నిర్వాహకులు ఈ ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నరు. అందులో భాగంగా మంగళవారం నగరంలోని కిసాన్ నగర్ అంబేద్కర్ యూత్ క్లబ్ సమీపంలో, దుర్శేడులో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్ లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయా ఓపెన్ జిమ్ లను కేంద్ర మంత్రి ప్రారంభించారు. కేంద్ర మంత్రి సహకారంతో పూర్తిగా ప్రైవేట్ సంస్థలు అందిస్తున్న సీఎస్సార్ నిధులతోనే ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు మలయప్ప ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ గడ్డం అరుంజయ్, గడ్డం అనూష తెలిపారు. నిత్యం ఉరుకులు పరుగులతో ఉద్యోగాల్లో బిజీగా ఉంటూ శారీరక ఫిట్ నెస్ ను కోల్పోతున్న వారికి ఈ ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కరీంనగరలో మొత్తం 17 డివిజన్లలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కరీంనగర్ ప్రజలంతా ఈ ఓపెన్ జిమ్ లను ఉపయోగించుకుని శారీరక ధ్రుఢత్వాన్ని పెంచుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. అంతకుముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆరేళ్లుగా వందల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చెప్పారు. ఈ సారి సైతం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిధులు మంజూరయ్యాయని, వాటితో సీసీ రోడ్లతోపాటు ఇతర అభివృద్ధి పనులకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.

## వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో కో-ఆప్షన్ సభ్యుల జాబితాను ప్రకటించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..




**కో-ఆప్షన్ సభ్యులుగా కట్కూరి శ్రీనివాస్,**
**ఫీర్ మహమ్మద్,**
**దుర్గం విజయ పర్శరాము,**
**తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డి నియామకం..**

.

వేములవాడ మే 05 (విజన్ ఆంధ్ర )

వేములవాడ మున్సిపాలిటీలో కో–ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ ఉత్కంఠభరితంగా సాగి, చివరకు విజయవంతంగా ముగిసింది. మున్సిపల్ కౌన్సిల్‌కు సంబంధించి ఖాళీగా ఉన్న నాలుగు కో–ఆప్షన్ సభ్యుల స్థానాలకు గాను పార్టీ అధిష్టానం నలుగురు సభ్యుల పేర్లను అధికారికంగా ఖరారు చేసింది. కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలను కో–ఆప్షన్ సభ్యులుగా ఎంపిక చేశారు. ?స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ ప్రక్రియకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై వీరి పేర్లను ప్రకటించారు. పార్టీకి క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులకు మరియు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత కల్పిస్తూ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపికైన సభ్యులందరికీ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలుపుతూ, వీరి నియామకం ద్వారా వేములవాడ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సభ్యుల సహకారం తోనే గ్రామ అభివృద్ధి సాధ్యం



రామగిరి మే 5(విజన్ ఆంధ్ర )

గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యుల సహకారం తోడుంటే గ్రామపంచాయతీ లో అభివృద్ధి సాధ్యం అవుతుందని పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశం లో సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడారు. వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు చర్చించారు.

## -నీటి ఎద్దడి లేకుండా చర్యలు.



రామగిరి మే 5(విజన్ ఆంధ్ర )

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ లో వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా గ్రామం లో నూతన బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి భూక్యా ప్రేమలత, వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్, కుంట విజయ్ కుమార్, మొతుకూరి స్వప్న, ఎస నూర్జహాన్, నాగుల రమాదేవి, గౌడ వైష్ణవి, తదితరులు అధిక పాల్గొన్నారు.

## మహిళల నైపుణ్యానికి కొత్త దిశ

**రామగుండం అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ**



రామగుండం మే 5 (విజన్ ఆంధ్ర)

రామగుండం నగర పాలక సంస్థ అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు తమ వృత్తి రంగంలో ఎదగాలంటే ఆ రంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జమ్మికుంటలో మెప్మా, ఎపి ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కేంద్రంలో యూనిఫామ్ కుట్టడంలో నైపుణ్యం సాధించిన యాభై మంది స్వశక్తి మహిళలకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. టైలరింగ్ వృత్తిలో ఉన్న మహిళలను గుర్తించి నైపుణ్యం మెరుగుపరచడానికి ఈ శిక్షణ ఇచ్చామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు యూనిఫామ్ కుట్టడానికి ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వడంలో ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు. అర్హత ఉన్న స్వశక్తి మహిళలకు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడానికి మెప్మా ఆధ్వర్యంలో ఉచిత సహకారం అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలను ప్రోత్సహించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, మెప్మా టిఎంసి మౌనిక, సిఓలతో పాటు ఎపి ప్రొడక్టివిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకులు, ఏటీఎంలలో భద్రతా తనిఖీలు

- గోదావరిఖని పోలీసుల విస్తృత పరిశీలన
- సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలపై దృష్టి
- అనుమానితులపై ప్రత్యేక నిఘా చర్యలు
- కస్టమర్లకు జాగ్రత్తలపై అవగాహన



రామగుండం ప్రతినిధి: మే 5 (విజన్ ఆంధ్ర)

గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలో బ్యాంకులు, ఏటీఎంల భద్రతను కట్టుదిట్టం చేయడానికి పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని 1, 2 టౌన్, రామగుండం, మంథని సర్కిల్ పోలీస్ స్టేషన్ల అధికారులు ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, ఏటీఎంలలో భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, ఆఫ్జలోద్దీన్, ప్రసాద్ రావు, సీఐలు రాజు, కృష్ణకుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించి, నేర నియంత్రణలో భాగంగా అలారం వ్యవస్థలు, సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించారు. కెమెరాల్లో నమోదైన దృశ్యాలను పరిశీలించి, అనుమానాస్పద కదలికలను గుర్తించడంలో వీటి ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకు నిర్వాహకులకు కెమెరాలు, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు తప్పనిసరి అని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతను కచ్చితంగా పాటించాలని, బ్యాంకు ఆవరణ మొత్తం కవరయ్యేలా కెమెరాలు అమర్చాలని ఆదేశించారు. కస్టమర్లలో ఎవరైనా అనుమానాస్పదంగా ఎక్కువసేపు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నగదు ఉపసంహరణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఈ చర్యలతో బ్యాంకులు, ఏటీఎంల భద్రత మరింత బలోపేతం అవుతుందని అధికారులు స్పష్టం చేశారు

## అన్నదానం చేసిన ఇంట్లోనే అగ్ని విలయం

- తప్పిన పెను విషాదం
- బాపూజీ నగర్ కుటుంబానికి పునర్జన్మ
- మంటల్లో చిక్కిన మానవత్వం గెలిచింది
- స్వచ్ఛంద సేవకులు, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



రామగుండం ప్రతినిధి: మే 5 (విజన్ ఆంధ్ర)

రామగుండం 8వ డివిజన్ బాపూజీ నగర్‌లో సోమవారం రాత్రి 8 గంటలకు కర్రు రమాదేవి ఇంట్లో చోటుచేసుకున్న గ్యాస్ సిలిండర్ పేలుడు ఒక్కసారిగా అందరి గుండెల్ని కదిలించింది. హనుమాన్ దీక్షాపరులకు మధ్యాహ్నం అన్నదానం చేసి, భక్తిశ్రద్ధలతో గడిపిన ఆ కుటుంబం రాత్రి వేళ పనుల్లో ఉండగా, వంటగది నుంచి లీకైన గ్యాస్ హనుమాన్ పీఠం దీపానికి అంటుకుని క్షణాల్లో భీకరంగా పేలింది. ఆ పేలుడు ధాటికి ఇంటి గోడలు పగుళ్లిచ్చాయి, రెండు గదుల రేకుల పైకప్పు ఎగిరిపోయింది, వాషింగ్ మిషన్ సహా విలువైన సామాన్లన్నీ చెల్లాచెదురై క్షణంలో బూడిదపాలయ్యాయి. ఆ శబ్దానికి కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు వణికిపోయారు, పిల్లల కేకలు, పెద్దల ఆర్తనాదాలతో ఆ వీధంతా క్షణకాలం స్తంభించిపోయింది. కానీ ఆంజనేయుడి దయో ఏమో, ఆ సమయంలో ఎవరూ వంటగది దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది, అదే అందరికీ కొండంత ఊరట. స్థానికులు వెంటనే ధైర్యం చేసి కరెంట్ మెయిన్ ఆపేసి, మంటల్లో ఉన్న సిలిండర్‌ను బయటకు లాగడంతో పెను విపత్తు తప్పి, వందల గుండెలు ఊపిరి పీల్చుకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, వన్ టౌన్ పోలీసులు హుటాహుటిన చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చి పంచనామా నిర్వహించారు. కళ్లముందు ఇల్లు కూలినా, ప్రాణాలు మిగిలాయన్న ఆనందం ఒకవైపు, కష్టపడి కూడబెట్టుకున్న సామాన్లు నాశనమయ్యాయన్న బాధ మరోవైపు -- ఆ కుటుంబం కన్నీటి పర్యంతమైంది. బాపూజీ నగర్‌వాసుల సకాల స్పందన, మానవత్వం వల్లే ఈరోజు ఆ కుటుంబం మన మధ్య క్షేమంగా ఉందని స్థానికులు చెమర్చిన కళ్లతో చెబుతున్నారు. స్వచ్ఛంద సేవకులు, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

# జెమ్ బాధ్యత, భవిష్యత్తుకు భరోసా





- భయపడకండి, ప్రశ్నించండి... మీరే రేపటి లీడర్స్
- ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్
- ఆడపిల్ల చదువు, కుటుంబానికి వెలుగు
- దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత

రామగుండం ప్రతినిధి: మే 5 (విజన్ ఆంధ్ర)

రామగుండం ఎన్టీపీసీలో 'గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్(జి.ఈ.ఎమ్.) --2026' అట్టహాసంగా ప్రారంభమైంది. కాకతీయ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ వేడుకలను ముఖ్య అతిథులు ప్రాజెక్టు ఈడి చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత జ్యోతి ప్రజ్వలన, ఎన్టీపీసీ గీతంతో కార్యక్రమానికి శుభారంభం చేశారు. జెమ్-2025 ప్రయాణాన్ని చాటే ప్రత్యేక చిత్రాన్ని ఆవిష్కరించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా హెచ్ఓహెచ్ఆర్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, బాలికల సర్వతోముఖాభివృద్ధికి ఎన్టీపీసీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జెమ్ అంటే కేవలం ఒక కార్యక్రమం కాదు, బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత. ఎన్టీపీసీ రామగుండం ద్వారా ఈ చిన్నారులకు విద్య, విలువలు, ఆత్మవిశ్వాసం అందిస్తున్నాం. 2019 బ్యాచ్ విజయాలు చూస్తే మా ప్రయత్నం సరైన దారిలో ఉందని అనిపిస్తోంది. జెమ్--2026 బ్యాచ్‌కి శుభాకాంక్షలు. మీ కలలకు మేము తోడుగా ఉంటాం అని అన్నారు. అనంతరం రాఖీ సమంత మాట్లాడుతూ, ఒక ఆడపిల్ల చదువుకుంటే ఒక కుటుంబం మొత్తం బాగుపడుతుంది. దీప్తి మహిళా సమితిగా మేము ఎప్పుడూ మీకు అండగా ఉంటాం. జెమ్--2026 ద్వారా మీకు దొరుకుతున్న ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోండి. క్రమశిక్షణ, కష్టపడే తత్వం అలవర్చుకోండి అని సూచనలు చేశారు. మీ విజయమే మా గర్వం. మీ అమ్మగా నేను మాటిస్తున్నా --- మీ వెనుక మేమున్నాం అని హామీ ఇచ్చారు. బాల్ భవన్ విద్యార్థుల స్వాగత నృత్యం, ఉత్సాహభరిత ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. 2019 బ్యాచ్ విజయాలను గుర్తిస్తూ సన్మానించారు, ఆ బ్యాచ్ విద్యార్థిని అభిజ్ఞ తన స్ఫూర్తిదాయక అనుభవాలను పంచుకుంది. బాల్ భవన్ చిన్నారులకు బహుమతుల పంపిణీతో ప్రోత్సాహం అందించారు. కొత్త బ్యాచ్ విద్యార్థినులకు కిట్ల పంపిణీతో సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. గ్రూప్ ఫోటోలతో మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. వందన సమర్పణతో వేడుక ముగిసింది



## అర్హులైన అభ్యర్థులకు మైనార్టీ కార్పొరేషన్ ఈస్కూటర్ టూల్ కిట్స్ -ఎంపీడీఓ స్వరూప

కొడిమ్యాల, మే 05(విజన్ ఆంధ్ర)

మైనార్టీ కార్పొరేషన్ కు ఈస్కూటర్ , టూల్ కిట్స్ ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది.21-40 ఏళ్ల లోపు వయస్సు, పదో తరగతి పాస్ అయి ఉండాలి, వార్షిక ఆదాయం ?1.50 లక్షల లోపు ఉండాలి.ాదీదీమీా పోర్టల్‌లో ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికే అవకాశం కలిపిస్తుమన్నారు. అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలన చేశారు . ఇందుకోసం పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు కుల ధ్రువీకరణ పత్రం,గత ఐదేళ్లలో లబ్ధి పొందలేదన్న స్వీయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. మొత్తం దరఖాస్తుదారులు 100 కు 68 మంది హాజరు కావడం జరిగింది.అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ స్వరూప తెలిపారు



## సెన్సస్ శిక్షణ ముగింపు

కొడిమ్యాల,మే05(విజన్ ఆంధ్ర)

సెన్సస్ 2027 కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు నిర్వహించిన బ్యాచ్--1 మరియు బ్యాచ్--2 శిక్షణ కార్యక్రమాల్యుగాన్యూాబసబతీ లో విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ రెండు బ్యాచ్‌లలో కలిపి మొత్తం 77 మంది ఎన్యూమరేటర్లు మరియు 13 మంది సూపర్వైజర్లకు శిక్షణ అందించబడింది. శిక్షణలో భాగంగా సెన్సస్ ప్రక్రియ, డిజిటల్ ఎన్యూమరేషన్ విధానం, మొబైల్ అప్లికేషన్ వినియోగం, మరియు డేటా సేకరణలో పాటించాల్సిన నిబంధనలు వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు.మూడవ రోజు శిక్షణలో భాగంగా ఎన్యూమరేటర్లు బృందాలుగా ఏర్పడి, క్షేత్ర స్థాయిలో సెన్సస్ నిర్వహణకు సంబంధించిన ప్రాక్టికల్ తర్ఫీదు పొందారు. సెన్సస్ ప్రశ్నలను ప్రజలను ప్రత్యక్షంగా ఎలా అడగాలి, సమాచారం సేకరణలో పాటించాల్సిన విధానాలపై వారికి శిక్షణ అందించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా జష్ట్రఅవట ాశ్రీఖఅఅఅఅస్త్ర ాటటఅఎవతీ, జీఘస్త్రఋశ్రీ శిక్షణ శిబిరాన్ని సందర్శించి, కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు. గణకులు మరియు సూపర్వైజర్లు శిక్షణను సద్వినియోగం చేసుకుని, ఖచ్చితమైన డేటా సేకరణతో సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.తహసీల్దార్ మరియు ఛార్జ్ అధికారి గారు మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి గణకుడు తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.శిక్షణలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు ఉత్సాహంగా పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

**- మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ**

రామగుండం ప్రతినిధి: మే 5 (విజన్ ఆంధ్ర)

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 6వ తేదీ బుధవారం ధృవీకరణ పత్రాల పరిశీలన అలాగే ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో పాటు కులం, ఆదాయం ధ్రువీకరణపత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ ఉదయం 10.30 గంటలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభమవుతుందని వెల్లడించారు. సంబంధిత అభ్యర్థులు సమయానికి హాజరై తమ దరఖాస్తులను ధృవీకరించుకోవాలని కోరారు. అన్ని పత్రాలు పూర్తిగా తీసుకురాకపోతే పరిశీలనకు అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. అభ్యర్థులు ముందుగానే సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. స్వయం ఉపాధి అవకాశాల కోసం ఇది మంచి అవకాశం అని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## దళిత క్రైస్తవుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

## పాస్టర్ల అసోసియేషన్ పిలుపు



వేములవాడ ఆర్ సి మే05 (విజన్ ఆంధ్ర)

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల కేంద్రంలోని సత్యపాల్ ఫెయిత్ ప్రేయర్ హౌస్‌లో మంగళవారం వేములవాడ నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు బొలుమల్ల జీవన్ (ఇండియా) మాట్లాడుతూ.. దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 1950 నాటి పాత రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రాతిపదికగా తీసుకుని తీర్పు ఇవ్వడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ నెల 12-05-2026న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించనున్న 'దళిత క్రైస్తవుల సన్నాహక సదస్సు'కు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని వేములవాడ నియోజకవర్గంలోని పాస్టర్లందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం జరిగే ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ ప్రెస్ మీట్‌లో జిల్లా జాయింట్ సెక్రెటరీ సుంకే జోసెఫ్ పాల్, వేములవాడ మండల అధ్యక్షులు పసుల ప్రసాద్, ఉపాధ్యక్షులు గోగులకొండ అహరోన్, ప్రధాన కార్యదర్శి నేదూరి ఏసుపాల్, సహాయ కార్యదర్శి బైరి క్రీస్తు దాసు, కోశాధికారి తంగేళ్ల సత్యపాల్, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ చిట్యాల రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు దొబ్బల ఏసుదాసు పాల్గొన్నారు. వీరితో పాటు సభ్యులు తాళ్లపల్లి ఇరిమియా, జె. ప్రసంగి, లోసారి ప్రసాద్, ఎంఆర్పీఎస్ నాయకులు దొబ్బల మోజేష్ పాస్టర్, సముద్రాల డేవిడ్ రాజ్, జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీరయ్య కళ్యాణ మహోత్సవ ఉత్సవాలు

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 05:

మండల కేంద్రంలో గత వారం రోజులుగా బీరయ్య కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా కురుమ మహిళ సభ్యులు ఘనంగా బోనాలు జోగు విత్తనం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా బోనాలు ఊరేగించి అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ సభ్యులు ఎగుర్ల సోమయ్య తదితరులు ఉన్నారు.



## కార్మికుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 05:

రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మెట్పల్లి లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్మిక వారోత్సవాలు భాగంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు శిక్షణ కల్పిస్తామని అన్నారు. పెద్దపెద్ద ఫ్యాక్టరీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్, మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచులు, మల్లాపూర్ గ్రామ శాఖ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగన్న, తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న పంట దగ్ధం



విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 05:

మండలంలోని వేంపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో సుమారు లక్ష యాభై వేల రూపాయల మొక్కజొన్న పంట ప్రమాదవశాత్తు దగ్ధమైనట్లు బాధిత మహిళా రైతు గుమ్ముల లత వాపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకున్న ఒక ఎకరం ఉన్నారా భూమిలో మొక్కజొన్న పంట సాగు చేసినట్లు తెలిపారు. మొక్కజొన్న పంటను ఒక దగ్గర కుప్పగా పోసి ఉంచగా అకస్మాత్తుగా వేయించిన గాలికి షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. కాగ సంఘటన స్థలాన్ని ఆర్ఐ అశోక్ కుమార్ పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అన్నారు. బాధిత మహిళా రైతు ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీటి పర్వతమయ్యారు.

## కార్మికులు లేబర్ కార్డు ని సద్వినియోగం చేసుకోవాలి



ముత్తారం, మే 05(విజన్ ఆంధ్ర)

మే డే ఉత్సవాలలో భాగంగా మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మికుల సమావేశానికి మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరూ తప్పకుండా లేబర్ కార్డు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ క్రమం తప్పకుండా చేసుకోవాలని సూచించారు.సమస్యలు ఉన్న కార్మికులు కార్యాలయానికి వచ్చి సంప్రదిస్తే సమస్య పరిష్కారానికి ఎల్లవేళలా సహకరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొలాని కుమారస్వామి,ఓడేడు గ్రామ అధ్యక్షులు మోత్కూరు నర్సయ్య,కలవేన గరుడాచలం,గాడిచర్ల రమేష్,ఆఫీసు అసిస్టెంట్ రాములు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

## హనుమాన్ శోభాయాత్ర



జమ్మికుంట ,విజన్ ఆంధ్ర ( మే 5)

జమ్మికుంట పట్టణంలోని శంకర్ నందన గార్డెన్ నుండి మోత్తుల గూడెం చౌరస్తా మీదుగా గాంధీ చౌరస్తా తో పాటు ప్రధాన వీధులలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ శోభా యాత్రను నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శోభాయాత్రను మున్సిపల్ చైర్మన్ దిలీప్ కుమార్ సీఐ రామకృష్ణ గౌడ్ ప్రారంభించారు. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా వందలాది మంది భక్తుల హనుమాన్ మాలదారులతోపాటు స్థానిక బిజెపి నాయకులు మహిళలు కోలాట నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా శోభయాత్రను నిర్వహించారు. శ్రీరాముని ప్రతిమతో పాటు భారీ హనుమంతుని ప్రతిమను ఏర్పాటు చేసి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. పట్టణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ రథయాత్రను ఆధ్యాంతం ఆసక్తికరంగా తిలకిస్తూ హనుమాన్ నామస్మరణ లో ఉండిపోయారు

# మెగా జాబ్ మేళా విజయవంతం..

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 05.

.కరీంనగర్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో మూడు నెలలకోసారి జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. జాబ్ మేళా నిర్వహణ తీరుపై అధికారులను వివరాల లను తెలుసుకున్నారు. ఎంతమంది యువతీ యువకులు వచ్చారు.. ఏ కంపెనీ అవకాశం కల్పించారు అని ఆరా తీశారు.. వసతుల కల్పన పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని జాబ్ మేళాలను ఏర్పాటు చేద్దామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడుతామని జిల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జాబ్ మేళాను అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. హాజరైన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలర్లు, తాగునీటి వసతి కల్పించగా, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టి అభ్యర్థులకు ఉపశమనం కల్పించారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు కరీంనగర్‌కు చెందిన స్థానిక కంపెనీలు కూడా పాల్గొన్నాయి. ఐటీ, నాన్-ఐటీ, హెల్త్‌కేర్, ఆర్గానిక్, డైరీ, అగ్రికల్చర్ తదితర రంగాలకు చెందిన సుమారు 90 కంపెనీలు నియామక ప్రక్రియను నిర్వహించాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి దాదాపు 3,000 మంది యువతీ యువకులు హాజరుకాగా, వారిలో 997 మంది వివిధ ఉద్యోగాలకు ప్రాథమికంగా ఎంపికయ్యారు. మరో 478 మందిని వివిధ కంపెనీలు తక్షణమే ఉద్యోగాలకు ఎంపిక చేయగా, త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మహేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజు, పీడీ మెప్మా స్వరూపరాణి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు



## ముస్తాబాద్‌లో బీజేపీ మండల సమావేశం

**- మోడీ సభ విజయవంతానికి సన్నాహాలు**

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో మండల కార్యవర్గ విస్తృత సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో, మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో చర్చలు సాగాయి.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడేపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగు అంజాగౌడ్, కరెడ్ల మల్లారెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా సర్పంచ్‌లు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మెంగని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఇక ఉప సర్పంచ్‌లు కోలా కృష్ణ, దగ్గు నవీన్, కొదాడి రాజు, మార్కంటి వినోద్, మండల ప్రధాన కార్యదర్శులు గోపి, మహేశ్వరి, ఉపాధ్యక్షులు తిరుపతి, మహేష్, ప్రశాంత్, మల్లేశం, మీసా స్వామి, మహేందర్, రమేశ్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సత్యం రెడ్డి, బట్టు దీప తదితరులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి రూ.7,800 కోట్లకు పైగా విలువైన పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించారని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో జరగనున్న సభ రాష్ట్ర రాజకీయాలకు కీలక మలుపు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం అస్సాం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ విజయాల సందర్భంగా ముస్తాబాద్‌లోని వివేకానంద విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు

## బాపూజీనగర్‌లో గ్యాస్ లీక్‌తో పేలుడు

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**





గోదావరిఖని మే-05(విజన్ ఆంధ్ర)

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాపూజీనగర్ 8వ డివిజన్‌లో సోమవారం రాత్రి గ్యాస్ సిలిండర్ లీకేజీ కారణంగా పెను ప్రమాదం తృటిలో తప్పింది.స్థానికుల కథనం ప్రకారం, కర్రు రమాదేవి--కీశే రాజయ్య కుటుంబం సోమవారం హనుమాన్ దీక్షాపరులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేసింది. కార్యక్రమం అనంతరం కుటుంబ సభ్యులు ఇంటి పనుల్లో నిమగ్నమై ఉండగా, రాత్రి సుమారు 8 గంటల సమయంలో వంటగ్యాస్ లీకైంది. అదే సమయంలో ఇంట్లోని హనుమాన్ పీఠం వద్ద వెలిగించిన దీపాల మంటలు లీకైన గ్యాస్‌ను అంటుకోవడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది.పేలుడు ప్రభావంతో ఇంటి గోడలకు పగుళ్లు ఏర్పడగా, పలు విలువైన గృహోపకరణాలు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా వాషింగ్ మెషిన్ పూర్తిగా కాలిపోగా, రెండు గదుల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. ఘటన తీవ్రతతో కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.అయితే, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తంగా స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేసి, గ్యాస్ సిలిండర్‌ను ఇంటి బయటకు తరలించారు. దీంతో మరింత పెద్ద ప్రమాదం తప్పింది.సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది, స్థానిక వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసి పంచనామా నిర్వహించారు. ఘటనకు గ్యాస్ లీకేజీయే కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు

# సీఎం రేవంత్ రెడ్డి ప్రచార ప్రభావం



**- ఫలితాల్లో స్పష్టమైన ప్రతిఫలనం**

**- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల ఆర్ సి మే 05(విజన్ ఆంధ్ర )

కేరళలో యూడీఎఫ్ కూటమి సాధించిన ఘన విజయం ప్రజా తీర్పుకు స్పష్టమైన నిదర్శనమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి లభించిన అపార ఆదరణ ఈ ఫలితాల్లో ప్రతిఫలించిందని, ఈ విజయం చారిత్రాత్మక మలుపు అని అడువాల జ్యోతి లక్ష్మణ్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై ప్రజలు మరోసారి నమ్మకం వ్యక్తం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, దాని నాయకత్వంపై ఉంచిన నమ్మకం ఈ ఫలితాల ద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారానికి లభించిన అపార ఆదరణ ఈ విజయానికి ప్రధాన కారణమని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ విధానం ఫలితాన్ని అందించిందని ఆమె అన్నారు.ఈ విజయాన్ని చారిత్రాత్మక మలుపుగా అభివర్ణిస్తూ, యూడీఎఫ్ కూటమి నాయకత్వం సమన్వయంతో, కృషితో సాధించిన ఫలితమని కొనియాడారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఇది ఒక కీలక సూచికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.అలాగే, ఈ గెలుపు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతుందని, రాబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు... 05:కేరళలో యూడీఎఫ్ కూటమి సాధించిన ఘన విజయం ప్రజా తీర్పుకు స్పష్టమైన నిదర్శనమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారానికి లభించిన అపార ఆదరణ ఈ ఫలితాల్లో ప్రతిఫలించిందని, ఈ విజయం చారిత్రాత్మక మలుపు అని అడువాల జ్యోతి లక్ష్మణ్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై ప్రజలు మరోసారి నమ్మకం వ్యక్తం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, దాని నాయకత్వంపై ఉంచిన నమ్మకం ఈ ఫలితాల ద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారానికి లభించిన అపార ఆదరణ ఈ విజయానికి ప్రధాన కారణమని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను అర్థం చేసుకుని ముందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ విధానం ఫలితాన్ని అందించిందని ఆమె అన్నారు.ఈ విజయాన్ని చారిత్రాత్మక మలుపుగా అభివర్ణిస్తూ, యూడీఎఫ్ కూటమి నాయకత్వం సమన్వయంతో, కృషితో సాధించిన ఫలితమని కొనియాడారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఇది ఒక కీలక సూచికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.అలాగే, ఈ గెలుపు తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపుతుందని, రాబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పంట పొలాలు దగ్ధం





**.. 25ఎకరాలకు పైగా కాలిపోయిన మక్కలు**

జమ్మికుంట, విజన్ ఆంధ్ర ( మే 5)

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామపంచాయతీ పరిధిలో గల గోపాలపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో వందలాది క్వింటాళ్ల మక్కలు, సీడ్ వడ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయాయి.వావిలాల గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన రైతులు కౌటం ఎల్లయ్య కౌలు రైతు ఇతనితోపాటుగా పాటుగా కలకోట బాపు ,చేపూరి గట్టయ్య, చేపూరి రజనీకాంత్, సార్ల శంకర్ రైతులకు చెందిన మొక్క పెరడి షార్ట్ సర్క్యూట్ తోని ప్రమాదవశాత్తు దగ్ధం కావడం జరిగింది. సుమారు 20 నుంచి 25ఎకరాల పంట పూర్తిగా మంటల్లో కాలిపోయిందని రైతన్నలు లబోదిబోమని విలపిస్తున్నారు. ఒక్కసారిగా విద్యుత్ తీగలు ఒకదానితో ఒకటి షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు ఎగిసిపడి పంట పొలాలు దగ్ధమయ్యాయని సీడ్ వరి పంట సైతం కాలిపోయిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న హుజరాబాద్ ఆర్డిఓ రమేష్ ఆర్ఐ సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను ఓదార్చడంతో పాటు నష్టం వివరాలను సేకరించారు. జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామానికి చెందిన ముత్యాల మల్లేష్ అనే రైతు తో పాటు వంతడుపుల ఇల్లందకుంట గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలు సైతం పూర్తిగా కాలిపోయాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వ మాదుకోవాలని బావిలాల సర్పంచ్ కొండ అర్జున్ గౌడ్ కోరారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

బుధవారం, 06.05. 2026

## కొండగట్టు అంజన్న సేవలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్



మల్యాల, మే 05(విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మంగళవారం తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.?అనంతరం సత్తు మల్లేష్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో ఆయనను సత్కరించి, వేదోక్త ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రసాదాన్ని అందజేశారు.?ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల సందడి



మల్యాల, మే 05(విజన్ ఆంధ్ర):

కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామివారికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. దీక్షా స్వాములు కూడా పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది

## అంజన్న ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం:

**- ఎమ్మెల్యే సత్యం, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ**



మల్యాల, మే 05(విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో జరగనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై మంగళవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. కొండగట్టులోని జె.ఎన్.టి.యు లో నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సత్యం, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ గారు పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ.. రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, వసతి మరియు రవాణా సౌకర్యాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు తహశీల్దార్, ఎంపీడీవోలు నిరంతరం క్షేత్ర స్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించాలని సూచించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని ఎస్పీ, డీఎస్పీ మరియు సిఐ స్థాయి అధికారులను ఆదేశించారు.భక్తుల స్నానాల కోసం కోనేరు నీటిని ప్రతి 3-4 గంటలకొకసారి మారుస్తూ పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. అటవీ ప్రాంతం దృష్ట్యా ఫారెస్ట్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.భక్తుల సౌకర్యార్థం 24 గంటల పాటు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మరియు ఉత్సవాల వేళ అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ఆలయ అధికారులు. తదితరులు పాల్గొన్నారు.



## భూపతిపూర్‌లో గ్రామ దేవతల పునఃప్రతిష్ట కార్యక్రమ కరపత్రం ఆవిష్కరణ

రాయికల్, మే 6 (విజన్ ఆంధ్ర):

మండలంలోని భూపతిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ దేవతల పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమ విజయవంతానికి తమ సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం భావన--మహేందర్, ఉప సర్పంచ్ మూగల సంజీవ్ చారి, కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు రొండ్ల రాజేశం, కార్యదర్శి హరీష్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావుతో పాటు కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామ దేవతల పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి గ్రామానికి శాంతి, సుభిక్షాలు చేకూరాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు

## 500 పై మార్కులు సాధించిన ఒక్కొక్క విద్యార్థికి ఐదువేల నగదు అందజేత

**ఉప సర్పంచ్ చింతపూల అనిల్**




విజన్ ఆంధ్ర :చిగురుమామిడి :

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించారు.మండల స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన షేక్ మెహబీ 543, ఎండి అస్రసుల్తాన 521, గట్టు సాయి వర్షిత, 506 అప్పల అనుష, లు 500 పైన మార్కులు సాధించారు. ఈ నలుగురికి ఒక్కొక్కరికి 5000 చొప్పున 20 వేల రూపాయలను ఉప సర్పంచ్ చింతపూల అనిల్ తన సొంతంగా ప్రోత్సాహంగా విద్యార్థులకు అందజేశారు.స్థానిక సర్పంచ్ చింతపూల నరేందర్ తో కలిసి ఎంఈఓ పాఠశాల హెచ్ఎం జయప్రభ గ్రామ పాలకవర్గం ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు తన సొంతగా 4 విద్యార్థిలకు 20000 రూపాయలు అందజేసిన ఉపసర్పంచ్ చింతపుల అనిల్ పలువురు అభినందించారు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించలని ప్రభుత్వ పాఠశాలలోనే అత్యంత మండల స్థాయి ప్రథమ ర్యాంకులతోపాటు బాసర ట్రిబుల్ ఐటీ అవకాశాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే గ్రామీణ విద్యార్థులకు అవకాశం ఉందనీ ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు మండల స్థాయి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు.ఇందుర్తి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులను సైతం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం లో 6 తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థిని మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, పూర్వ విద్యార్థులు అందే సురేష్, గట్టు ఎల్లయ్య, వార్డు సభ్యులు నడిగోట్టు కిరణ్,ఎస్కే ఉమర్, అందే తిరుపతి, గట్టు లక్ష్మి, అందే పూజ, బింగి విజయ, స్కూల్ మాజీ చైర్మన్ బింగి స్వామి ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాత ను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల,మే05(విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొను గోళ్లలో వేగం పెంచాలని అధికారులను అదేశించి, ఇతర పార్టీల నాయకులు చేస్తున్న అబద్దపు ప్రచారాన్ని నమ్మవద్దని రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం రైతులకు భరోసా కల్పించారు.

## రాస్తారోకోపై కాంగ్రెస్ విమర్శలు

కొడిమ్యాల,మే 05,(విజన్ ఆంధ్ర )

పూడూర్‌లో జరిగిన రాస్తారోకో రాజకీయ లబ్ధికోసమే నిర్వహించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ధాన్యం కొనుగోళ్లపై రాద్ధాంతం చేయడం విడ్డూరమని, పార్టీ నుంచి వెళ్లిపోయిన వారు కాంగ్రెస్ పేరును వినియోగించడం ఆశ్చర్యకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతు పక్షపాతిగానే ఉంటుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సత్యం రైతులకు భరోసా ఇచ్చినా, బలవంతంగా రాస్తారోకో చేయడం సరైంది కాదన్నారు. రాజకీయ అవసరాల కోసమే ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే కొనుగోళ్ల కోసం కృషి చేస్తున్నారని చెప్పారు

## అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార పంపిణీ



రాయికల్, మే 5 (విజన్ ఆంధ్ర):

మండలంలోని ఇటిక్యాల, రామారావుపల్లె అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ జయప్రద ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా పోషకాహార సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు, ఎత్తులు కొలిచి తల్లులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.అనంతరం లబ్ధిదారులకు 25 రోజుల పాటు సరిపడేలా బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్, మురుకులు తదితర పోషకాహార సరుకులను ఇంటికి అందజేశారు.ఈ సందర్భంగా సీడీపీఓ జయప్రద మాట్లాడుతూ.. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పిల్లలు, తల్లులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువసార్లు నీరు, పానీయాలు, కొబ్బరి నీళ్లు తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రామారావుపల్లె సర్పంచ్ రాజేందర్, సూపర్వైజర్లు మమత, అనూహ్య, అంగన్వాడీ టీచర్లు ఎ.సుజాత, అనురాధ, రమ్య, ఈ.సుజాత, ఆయమ్మలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయాభివృద్ధికి ఆయిల్ పామ్ పంట సాగు ఉత్తమ మార్గం.

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**



వేములవాడ(విజన్ ఆంధ్ర )

ప్రజా పాలన ప్రగతి ప్రణా ళిక లో భాగంగా వేము లవాడ పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేసుకోవాలని ఆయిల్ పామ్ పంటను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మన వేములవాడ నియోజకవర్గ ప్రజలకు ఆయిల్ పామ్ పంటను పెద్ద ఎత్తున సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు , వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోశీడి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం గారు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శరత్ బాబు గారు, మండల ఉద్యాన శాఖ అధికారి లోకేష్ , వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ డాక్టర్ ప్రసాద్ రావు గారు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు .